## గొప్పవారితో గుసగుసలు-3. కలియుగ చక్రవర్తులు:

# శ్రీ మిహిరగుల హూణమహాసామ్రాజ్యచక్రవర్తులుంగారు

కీ॥ శే॥ శ్రీవారణాసి శ్రీనివాసరావు

[ఉజ్జయినీనగరంలో, నిప్పు డంతా విక్రమాదిత్యసింహాసన మనే భరంతు మీద కూర్చుని యెదురుచూస్తూన్న న న్నొక పదిమంది వ్యక్తులు తెల్ల గుడ్డలు ముసుగు లేసుక సమీపిస్తుంటారు:]

నేను: ఇ కేం కర్మం జేవీ; నేను మిహిరగులుణ్ణి బంపమంటే పదిమంది బ్రాహ్మణవితంతువుల్ని పంపావ్! నా ఉపాసన్లో ఏ లోపానికి ప్రాయశ్చిత్త మిద?!

(వచ్చిన వ్యక్తుల్లో మొదటివాడు—సరిగ్గా మునుపొచ్చిన శాక్యచక్రవర్తికి నకలు: అంతకంటే భయంకరుడు: అనుచరులంతా శాక్యరాజానుచర్లకు మల్లే నే వున్నారు. నాకు గుండె తల్లడిమాతూంటే—

అనుచర్లు: (సన్నని గొంతుతో) జయీభవ! దిగ్విజయీభవ! అపూర్వమార్తాండ తేజా! పారసీకసామ్రాజ్య వినాశకా! భరతవర్ష మహీపాలకాగ్రేసర విలాస కుక్షింభరా! వైష్ణవమత మహాపంకనిమగ్న సనాతనశైవమతోద్ధారకా! శ్రీహూణరాజాధిరాజ కిరీటరత్నోద్దీపితపాద కమలా! హే మిహిరగుల సామ్రాజ్యచక్రవర్తీ నమస్తే నమస్తే నమః.

నేను: జో న్నాకంతా, అర్థమైంది కాని, యీ వితంతువేషా లెందుకు స్వామీ!

చక్రవర్తి: ఇశ్శో, నిమ్మళంగా, అంటే సన్నని గొంతుతో మాట్లాడవయ్యా!

నే: ఎందుకని?!

చ: ఇంత భూలోక ముంటే మమ్మల్ని కలుసుకోడానికి ఉజ్జయినే కన్పించిందా నీకు!

నే: ఏముందండీ యిక్కడ?!

చ: ఏ ముందంటావే యేమీ యెరగనట్టు! ఇక్కడ ఏ చెట్టు, గుట్ట, రాయి, రప్ప కనబడ్డామా కానాటి యశోధర్మవర్మ, నరసింహగుప్త బాలాదిత్యుడు కనబడ్తారు. (వణ వణ వణకుచూ)

నే: ఆకాల మెక్కడా, యీకాల మెక్కడా; వెయ్యిసంవత్సరాలు దాటాయే—దేనికండీ యీ భయం?

చ: నీకేం కుడుములాగు—కాదు ఎందు చాపలాగున్నావ్! ఆయుద్ధరంగంలో జరిగిన ఘోర మెరుగుంటే యిట్లా గంటావా? వేం చెయ్యమంది నంపి పౌరుషాన్ని ప్రకటిస్తే, యశోధర్మవర్మ వెనకుండి మమ్మల్ని పట్టించి యోధుల్లో "ఒరేవ్, కీణ్ణి వీడు చంపేనవాళ్ల కాల క్రింద దెయ్యంరా"—అనడం తరవాత వాండ్లు కాళ్లూ, చేతులూ గట్టి, క్రింద

చ: నాయనా, మేం విదేశీయులం. రాజ్య పాలనకు స్థానికు లేర్పరచడం రాజనీతి. అందుకని భారతఖండపరిపాలన కలదు సుక్షత్రియ వంశీయు డని నియమించాం. అన్నీ చక్కగా సేకరించుకుని ఎదురుతిరిగాడ్నాయనా!

నే: అతని పైచూపు కెవర్ని ఏర్పరచలా?

చ: ఏర్పరచడేం? ఏర్పరచిన వా వాణ్ణి విందని పిలిచి సంహారించాడు?

నే. అతని అంగరక్షకు లేమయ్యారు?

చ: వాండ్లంతా మీవాళ్లేగా?

నే: మావాండ్లంటే?

చ: మీదేశంవాండ్లు: వాండ్లను ముందే కట్టుకున్నా డతడు?

నే: అత నెవడో ప్రజ్ఞావంతుడే?

చ: నెమ్మదిగా అంటావేం! మే మేదో కొద్ది సేన్తో వచ్చాం—రాజ్యమంతా మంది గదా; పూర్వతోరమానకే నిగ్గుందిగదా? చివరకు మాకా దశ పట్టింది.

నే: తమరు చెప్పిన నరసింహగుప్త డెవరండీ?

చ: ఆయనా? ఆర్యప్రభువు: మగధ రాజ్యాధిపతి,

నే: అంటే గుప్తవంశీయుడా?

చ: (వణుకుతూ) ఆ! ఆ వంశం మీ రాజవంశాల్లో నెన్నదగ్గది. వాండ్లంతా స్ఫురద్రూపులు, పౌరుషవంతులు, యశోవంతులు! వాండ్లు చెయ్యలేని మహాకార్యం లేదు. పేరు పడ్డ స్కందో పురుషుడు సముద్రగుప్తుడు దేశాన్నంతా జయించాడు—ఏ కొద్దిభాగమో తప్ప: స్కందో పురుషుడు మానాయనగారి నగరంలో నేర్పరచిన మండలాధిపతిని ఆడువేషం వేసుకొచ్చి, పడకగదిలో సంహరించడమే కాకుండా,

ఆడాళ్లు, పిల్లలు ఏ జెయ్యాం? వాండ్ల పోషణ కష్టమౌంచి అవస కాదూ? అందుకని నదీతీరానికి వాం ళ్లందర్నీ తీసుకెళ్లి, అందర్నీ గొంతులు కోయించి నదిలో పారేయించాం!

నే: అబ్బా! (అసహ్యించుకుంటూ.)

చ: అసహ్యించుకుంటున్నావ్! గొంతులు కోస్తూంటే పైకి రక్తం చిమ్ముతూంటే అంద మెరుగున్న వాడికి కా అసహ్యం తోస్తుందా!

నే: తమయోధులగ్గూడా అట్లాగే ఆనందంగా వుండేదా?

చ: లేకపోతే ఆ ఏనుగలకు సాహసత్వ మెవ్వ డెస్తాడు?

నే: చిత్రం.

చ: అంతేనా, మీరంతా ఘోరాలనుకునేవి మా కానందదాయకాలు! ఏనుగుల ఘీంకారా లెరుగున్నావ్?

నే: చిత్ర మప్పుడప్పుడు విన్నా గాని, మా కాలంలో వాటి ప్రభువులకే లాకుంటే, వాటికేం ప్రీత్రిగా మేపుతారు? అందుకని చచ్చు ఘీంకారా లేస్తూంటాయి! తమకాలంలో మహా గంభీరంగా వుండుండాలి!

చ: అస లేనుగ యెందుకు ఘీంకరిస్తుంది?

నే: మహాప్రభో! బ్రాహ్మణుండా కొడుకును! నా కేం తెలుసునని చెప్పను? మన మెందు కరుస్తామో అందు కది ఘీంకరిస్తుందనుకుంటా?

చ: ఏ అరుపు పెద్దది, సంతోషంమీద్దా, భయంమీద్దా?

నే: నే నంత విమర్శించలేదు స్వామీ!

చ: సంతోషంమీద్దొక మోస్తరుగా వుంటుంది, భయం దొక మోస్తరుగా వుంటుంది.

నే: చిత్రం.

ఆ దేశానికి రాజుల దుర్భాగ్యం!

నే: తమ రాణీగారు, బిడ్డలు?—

చ: (వణుకుచు) వాండ్లే పెద్ద బోనోయ్, వాండ్లే నా యశోధర్మవర్మ నా కంఠం కుట ముక్కలు ముక్కలు చేసి పారేశాడోయ్. ఆ భయమే నా యీవణుక్కు కారణం.

నే: అర్థమౌతూంది. తర్వాత తమ రొజ్జు స్నానమందిరంలో కెళ్లారని, అప్పటికే అక్కడ దాగున్న తమ అనుచరులు తమగొంతు నిసిరి తమర్ని సంహరించా రని అనుకుంటారే?!

చ: ఏదో మృత్యువుకు కారణ ముండొద్దూ? దేవుడు తనమీద నింద వుంచుకుంటాడా?

నే: అంటే, దేవు డు న్నాడన్న మాట తమకు.

చ: తమ కేమిటి? లేం దెవడికి? ఆయ న్లేందే యింతా జరుగుతూందా!

నే: ఆయ నంటారేమిటి?

చ: (చెంపలు వాయించుకుంటూ) నాయనా, అపరాధం. ఆమె, ఆమె లేందే అంతా జరుగుతూందా?

నే: ఆ మంటా రేమిటండీ!

చ: దేవుడి పెండ్లామయ్యా!

నే: దేవుడికి పెండ్లామా? అంటే!

చ: ఓరి అపవిత్రుడా? దేవుడికిమటుకు పెండ్లా మొద్దా, నీకూ, నాకూ వుంటే?! దేవుడి మటుకు పెద్దాడైతే అయ్యన్ని గనిపెట్టొద్దూ?

నే: (స్వ) కీడు వదలే! (ప్ర) చిత్రం. వద్దూ మరి. ఆమె పేరు?

చ: ఓరి, ఛండాలుడా!! ఆమె పేరు కూడా అడిగావ్—శ్రీమహాకాళి.

అనుచరులు: హే మహాకాళీ, (గొంతు లగిస్తూ) గార్దభాసురసంహారిణీ! జగజ్జేగీయమానదివ్యయశోసముద్దీపనీ! శ్రీచతుస్సముద్రముద్రితభారావలయా మార్తాండతేజః ప్రకాశమాన పరాక్రమోద్దీపిత దివ్యయశః ప్రభావ దురంధర హూణసామ్రాజ్యమహామండల సార్వభౌమ మిహిరగులా...

చ: (వారిస్తూ) ఒరేవ్, ఇంత టాపంరా, వాడు వచ్చి, వింటాడేమో?

నే: ఏమిటండీ. మీదంతా అరవగోడుగా వుంది నాకు?

చ. ఏం లేదు నాయనా, నాకు వాడంటే అంత భయం!!

నే: (ప్రాణం విసిగినట్లు) అంటే మీరు పిరికిపంద లన్నమాట!

చ: పిరికి అంటే!

నే: అంటే భయలక్షణం!

చ: అ ద్లాంటి దేదో యెరక్కుండా యెపుడూ యిత రనుచరించేవాండకు కాని